- మానుకోట కాంగ్రెస్ ఎమ్మెల్యేకు నిరసన సెగ
- మణిపూర్‌లో ఉద్రిక్తత.. మళ్లీ నిషేధాజ్ఞలు
- కొవిడ్ వైద్యసంసిద్ధతపై కేంద్రం మాక్‌డ్రిల్
- నైరుతి తొలివారంలోనే లోటు వర్షపాతం
- లాస్‌ఏంజెల్స్‌లో వలసదారుల నిరసన

-లోపలి పేజీల్లో...



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA



పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..



సోమవారం MONDAY 9.6.2025 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 12 Pages: 12 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 345 ‖ వెల (Price) రూ.6.50 | త్రయోదశి

సోమవారం, సూర్యోదయం: 5-41, సూర్యాస్తమయం: 6-50. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉత్తరాయణం గ్రీష్మ రుతువు జ్యేష్ఠ మాసం శుక్ల పక్షం తిథి: త్రయోదశి ఉదయం 9-36 వరకు, తదుపరి చతుర్దశి. నక్షత్రం: విశాఖ పగలు 3-31 వరకు. వర్జ్యం: రాత్రి 7-55 నుంచి రాత్రి 9-41 వరకు. రాహుకాలం: ఉదయం 7-20 నుంచి ఉదయం 8-58 వరకు. దుర్ముహూర్తం: పగలు 12-41 నుంచి పగలు 1-34 వరకు. అమృతకాలం: లేదు. గురు మూఢం ప్రారంభం.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


## మోదీ స్కూల్లో.. బాబు కాలేజీలో చదువుకున్న!

- ఇప్పుడు రాహుల్‌గాంధీ దగ్గర ఉద్యోగం చేస్తున్న!
- దత్తాత్రేయ పుస్తకావిష్కరణలో రేవంత్ ఆస్తకికర వ్యాఖ్యలు
- కిషన్‌రెడ్డితో తనకు ప్రత్యేక అనుబంధం ఉన్నదన్న సీఎం
- హైదరాబాద్ అంటే చంద్రబాబే గుర్తొస్తడు: మంత్రి కోమటిరెడ్డి


› 8

ఇప్పటికి రాలిన మట్టిపూలు **506**

## కౌలు రైతు బలవన్మరణం

- దిగుబడి రాక అప్పులపాలు
- పురుగుల మందు తాగి పత్తి రైతు ఆత్మహత్య
- వరంగల్ జిల్లాలో విషాదం

› 2






ఆదివారం జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ భౌతికకాయం వద్ద నివాళులు అర్పించి, ఆయన తనయుడు వాత్సల్యనాథ్‌ను దగ్గరికి తీసుకుని తీవ్ర భావోద్వేగానికి లోనైన బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్. చిత్రంలో మాజీ మంత్రులు కేటీఆర్, పువ్వాడ అజయ్, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, భాస్కర్‌రావు, గజ్జల నగేశ్ తదితరులు

# మాగంటికి కన్నీటి వీడ్కోలు

## గుండెపోటుతో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే గోపీనాథ్ కన్నుమూత



మాగంటి గోపీనాథ్ (62)
2.6.1963- 8.6.2025

- నాలుగు రోజుల కిందట అస్వస్థత
- చికిత్సపొందుతూ ఆదివారం మృతి
- పార్థివదేహానికి ప్రముఖుల నివాళి
- భౌతికకాయం వద్ద బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ భావోద్వేగం.. కంటతడి
- ఎమ్మెల్యే కుటుంబసభ్యులకు ఓదార్పు
- వెన్నంటి నిలిచిన బీఆర్‌ఎస్ కుటుంబం
- పాడె మోసిన కేటీఆర్, హరీశ్‌రావు
- అధికారిక లాంఛనాలతో జూబ్లీహిల్స్ మహాప్రస్థానంలో అంత్యక్రియలు

హైదరాబాద్ సిటీ బ్యూరో, జూన్ 8 (నమస్తే తెలంగాణ) /బంజారాహిల్స్/ కొండాపూర్: జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ (62) కన్నుమూశారు. మాదాపూర్‌లోని స్వగృహంలో గురువారం ఆయనకు గుండెపోటు రాగా కుటుంబసభ్యులు ఏఐజీ దవాఖానలో చేర్చి మూడురోజులుగా చికిత్స అందించారు. పరిస్థితి విషమించి ఆదివారం ఉదయం 5.45 గంటలకు ఆయన తుదిశ్వాస విడిచారు. మాగంటి పార్థివదేహానికి అన్ని పార్టీల నేతలు, పలువురు రాజకీయ, సినీ ప్రముఖులు నివాళులర్పించారు. బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్, సీఎం రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, › 3వ పేజీలో

## అక్కడ వరద.. ఇక్కడ బురద!

**ఎన్డీఎస్‌ఏ దుర్మార్గం**

- 2020లో కొట్టుకుపోయిన పోలవరం డయాఫ్రం వాల్
- రెండేండ్లకే గోదావరిపాలైన సీడబ్ల్యూసీ డిజైన్డ్ నిర్మాణం
- ఐదేండ్లయినా నివేదిక లేదు
- పార్లమెంటులో అడిగిన ప్రశ్నలకూ జవాబు దాటవేత
- మేడిగడ్డలో పిల్లర్ కుంగిపోతే గంటల వ్యవధిలోనే నివేదిక
- ఏడాదిన్నరలో మూడు నివేదికలు ఇచ్చిన ఎన్‌డీఎస్‌ఏ

› 2



## ఖాళీ చేయండి.. లేకపోతే లాఠీచార్జే!

- రెండ్రోజుల్లో సర్దుకుని పోవాలె..
- కోర్టు స్టే ఆర్డర్ నాలుక గీసుకోవడానికీ పనికిరాదు
- సున్నంచెరువు వద్ద హైడ్రా అధికారుల బెదిరింపులు

› 2



ఆదివారం రాజ్‌భవన్‌లో ప్రమాణస్వీకారం అనంతరం గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మకు ధన్యవాదాలు తెలుపుతున్న నూతన మంత్రులు.. ఎడమనుంచి వరుసగా వివేక్, అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరి

# మంత్రివర్గంలోకి మరో ముగ్గురు

**కొత్త మంత్రుల ప్రమాణ స్వీకారం**

- క్యాబినెట్‌లోకి వివేక్, వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్
- ప్రమాణ స్వీకారం చేయించిన గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ
- రాంచంద్రునాయక్‌కు డిప్యూటీ స్పీకర్ పదవిపై హామీ
- శాఖల కేటాయింపుపై సస్పెన్స్.. నేడు బాధ్యతల స్వీకరణ

హైదరాబాద్, జూన్ 8( నమస్తే తెలంగాణ): తెలంగాణ క్యాబినెట్‌లోకి ఎట్టకేలకు మరో ముగ్గురు మంత్రులు కొత్తగా వచ్చి చేరారు. చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ (ఎస్సీ మాల), ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్(ఎస్సీ మాదిగ), మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి (ముదిరాజ్) మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆదివారం మధ్యాహ్నం 12.19 గంటలకు గవర్నర్ జిష్ణుదేవ్ వారి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. తొలుత వివేక్ వెంకటస్వామి ఇంగ్లిష్‌లో, అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరి తెలుగులో ప్రమాణ స్వీకారం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. రేవంత్ టీమ్‌లో చేరిన ఈ ముగ్గురు మొదటిసారి ఎమ్మెల్యేలే కావడం గమనార్హం. అలాగే, డోర్నకల్ నియోజకవర్గం నుంచి › 8వ పేజీలో

## రగులుతున్న ఎమ్మెల్యేలు

- మంత్రి పదవులు రాని వారిలో తీవ్ర అసంతృప్తి
- ఏ ప్రాతిపదికన పదవులు ఇచ్చారంటూ ప్రశ్నలు
- సైకిల్ కాంగ్రెస్‌కు పెద్దపీట వేశారని మండిపాటు
- బుజ్జగింపు యత్నాల్లో మీనాక్షి, రేవంత్, మహేశ్

**3 ఉమ్మడి జిల్లాలకు ముగ్గురేసి మంత్రులు**

నిజామాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్‌కు దక్కని చోటు

› 8